విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 05, జూలై 2023

ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ వైఫల్యం

విశాలాంధ్ర-ఉరవకొండ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గడచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేక పోయిందని, అంతేకాకుండా నిరుద్యోగ సమస్య, పెరిగిన ధరలను తగ్గించడంలో, నల్లధనం వెలికి తీయడంలో కూడా వైఫల్యం చెందిందని 2024 సార్వత్రిక ఎన్నికలలో గెలవడానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏమీ లేకపోవడంతో మరోసారి అధికారం కోసం మత విభజన పేరుతో ఉమ్మడి పౌరసత్వం(యూనిఫామ్ సివిల్ కోడ్) తీసుకురావడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తుందని సీపీఐ పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో 140కోట్ల మంది ప్రజ లు ఉన్నారని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో ఎన్నో మతాలు, విభిన్న ఆచారాలు, సాంప్రదాయాలు భిన్నత్వంలో ఏకత్వం నెలకొన్న దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ,ఆర్ఎస్ఎస్ సంస్థలు ఇతర మతాల యొక్క ఆచార వ్యవహారాలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం తగదన్నారు. స్వయంగా ప్రధాని మోడీ జూన్ 27వ తేదీన మధ్యప్రదేశ్లో ఉమ్మడి పౌరసత్వం గురించి మాట్లాడటం జరిగిందన్నారు త్వరలో జరిగే పార్లమెంటు సమావేశాలలో ఈ బిల్లు పెట్టేందుకు కూడా కుట్రలు జరుగు తున్నాయి అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరాఖండ్లో ఆర్డినెన్స్ ద్వారా ఉమ్మ డి సివిల్ కోడ్ తీసుకురావడానికి ముసాయిదా సిద్ధం చేశారన్నారు. దేశంలోని ముస్లింల ందరినీ చంపాలని ఇస్లాం మతాన్ని ఖతం చేయాలని కొన్ని హిందూ సంస్థలు బహిరంగంగా ప్రకటనలు చేస్తున్న అలాంటి వారిపై కేసులు కూడా నమోదు కావడం లేదు అన్నారు. భారతదేశంలో మెజార్టీ ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా కామన్ సివిల్ కోడ్ ను వ్యతిరేకిస్తున్న బిజెపి పార్టీ మాత్రం రానున్న ఎన్నికలలో గెలవడానికి దీనిని ఆయుధంగా వాడుకుంటుందని పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో ఉన్న మైతీలు కుక్కిలు మధ్య ఘర్షణలను సృష్టించడం వల్ల 160 మంది పౌరులు చనిపోయారని 1.50 లక్షల మంది సర్వము కోల్పోయి ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లారని ఇంకా అనేకమంది శరణార్థులుగా మిగిలి పోయారని రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడానికిప్రజల ప్రాణాలను రక్షించడానికి ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా ఎలాంటి ప్రయత్నాలు చేయలేదన్నారు. గిరిజన క్రైస్తవ తెగకు చెందిన కుక్కి ప్రజలు హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తు న్నయన్నారు. నియోజకవర్గంలో 890 కోట్ల రూపాయల వ్యయంతో 55 వేల ఎకరాలకు సాగునీటిని అందించే డ్రిప్పు సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. 10 శాతం పనులు పూర్తి చేయడంలో విఫలమైందన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, తాలూకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్,గిరిజన సంఘం నాయకులు రామాంజనేయులు, చెన్నా రాయుడు, సీపీఐ నాయకులు తలారి మల్లికార్జున, సుల్తాన్, రమేష్, నారాయణమ్మ, పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు, గోపాల్ నాగరాజు, రమణప్ప శ్రీ రాములు, మల్లేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సీతారామరాజు స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : బ్రిటిష్ సామ్రాజ్య వాద శక్తుల పాలిట సింహ స్వప్న మైన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి కార్యక్రమం ఏఐవైఎఫ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహిం చారు. ఈమేరకు మంగళ వారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్లో ఎఐవైఎఫ్ నాయకులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస వాదులకు వ్యతిరేకంగా విశాఖ మన్యం ప్రాంతంలో అడవి బిడ్డలను కూడగట్టి వారికి అక్షరాలను యుద్ధం నైపుణ్యాలను నేర్పించిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని నేటి యువత అలవర్చు కోవాలన్నారు. మతో న్మాదానికి వ్యతిరేకంగా స్వదేశీ పాలకుల దోపిడీ విధానాలను అడుగడుగునా అడ్డు కుంటూ భావితరాలకు అల్లూరి సీతా రామరాజు ఆదర్శ ప్రాయుడ య్యాడన్నా రు.అల్లూరి అందించిన స్ఫూర్తితో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల స్వార్థ రాజకీ యాలను తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు.నగర కార్యదర్శి మోహన్ కృష్ణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోరాడాలని6న నిర్వహించే ధర్నాక పెద్దఎత్తున యువకులు నిరుద్యోగులు తరలి రావాలన్నా రు. నాయకులుశ్రీనివాస్,శ్రీకాంత్,అలీపాల్గొన్నారు.

రాబిస్ పై అవగాహన కల్పించండి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : వ్యాప్తంగా రాబిస్ పై

ప్రజలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ యం. గౌతమి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జోనోసిస్ కమిటీ సమావేశంను నిర్వహిం చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు డిఎంహెచ్ఓ డా. యుగంధర్, జెడి పశుసంవర్ధక శాఖ డా. సుబ్రహ్మణ్యం, మెడికల్ కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.శ్రీదేవి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. రామచంద్ర, జిల్లా సర్వేలన్స్ అధికారి డా.సుజాత, డా. శ్రీనివాసులు, జిల్లా వ్యాధి నిఘా అధికారి వేణుగోపాల్ , డ్రగ్స్ ఇన్స్పెక్టర్ హను మన్న, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాబీస్ నివారించుట, కుక్కలకు వ్యాక్సినేషన్ చేయుట కుక్కల సంతతి తగ్గించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా మునిసిపల్, పశుసంవర్ధకం, వైద్య ఆరోగ్య, అటవీ శాఖ , జిల్లా డ్రగ్స్ అధికారి ప్రధాన భూమిక పోషించాలని సూచించారు. రేబిస్ వ్యాక్సిలేషన్ కొరకు యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ తదితర మందులను ఉంచుకోవాలని తెలిపారు. 2030సం"నకు సంబంధిం చి రాబిస్ నిర్మూలన కొరకు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలన్నారు. ముఖ్యంగా రాబిస్ ప్రాణాంతక%శీ% కానీ నివారించదగినదని వైద్య నిపుణుల ద్వారా తెలియ వస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది అనేక దేశాలలో వ్యాక్సిన్ నివారించగల వైరల్ వ్యాధి మరియు మానవ రాబిస్ మరణాలకు కుక్కలు ప్రధాన మూల కారణం అని అందువల్ల దీనిని జిల్లాలో పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలన్నారు. చారిత్రాత్మకంగా, వన్య ప్రాణుల రాబిస్ నియంత్రణ అనేది కచ్చితంగా ఒక నిర్మూలన ఆపరేషన్ గా పరిగణించుకొని భారత ప్రభుత్వం నిర్ణయం మేరకు "వన్ హెల్త్ " కార్యక్రమంలో భాగంగా వ్యూహాత్మక నియంత్రణ చర్యలు చేపట్టేందుకు మునిసిపల్ ,పశు సంవర్ధక శాఖ అటవీ ,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయ ంగా పనిచేయాలని ఆదేశించారు.

అన్న దాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : అన్ని విధాలుగా నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, తాలూకా కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండ మండలం చిన్న ముస్తురు గ్రామంలోని సచివాలయ కార్యదర్శి కి రైతు సమ స్యలపై విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు 10 వేలు రూపాయలు ఇవ్వాలని రైతు రుణాలను మాఫీ చేయాలని ఆత్మహత్యలను నివారించాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రతి రైతుకు రూ, 20 వేల వరకు పెట్టుబడి సాయం అందించాలని డా.స్వామినాధన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. కౌలు రైతులను కూడా అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఉపకరణాలను 90 శాతం సబ్సిడీతో అందించాలని అన్నారు.50 సంవత్సరాలు పైబడిన రైతులకు ప్రతి నెల ఫింఛన్ మంజూరు చేయాలని, వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచనను ఉపసంహరించుకొని ఉచిత విద్యుత్ను కొనసాగించాలని తెలిపారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అన్నారు. భూయజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

శింగనమల : ఏపి రాష్ట్ర సమితి పిలుపుమేరకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాల దగ్గర రైతాంగ సమస్యలు పరిష్కారం కోరుతూ ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం.రాము ఆధ్వర్యంలో గార్లదిన్నె మండలములోని కల్లూరు, అగ్రహారం, కల్లూరు 2 సచివాలయల్లో వినతి పత్రాలు సమర్పించారు.రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం, రాము మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రంలో ప్రతి రైతుకు రెండు లక్షల 45వేల రూపాయలు రుణభారంతో ఉన్నారు. దేశంలో ఆత్మహత్యల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉందని వీరిలో అత్యధికంగా పేదరైతులు కౌలురైతులే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు ఆశాస్త్రీయంగా ఉన్నాయని కనీసం మద్దతు ధర కూడా లేనందున రైతులకు తమ ఉత్పత్తుల అమ్ముకోలేక పోతున్నారని, ఈ నేపథ్యంలో క్రింద తెలిపిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసేలా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నా మన్నారు.డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు మేరకు(సి2ం50) అమ లు చేయాలి, రైతులు కౌలు రైతులు అన్ని రకాల పంట రుణాలను రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలి, కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవాలి, పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చును దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఉపకరణాలు 90% సబ్సిడీతో అందించాలి. మహమ్మద్ గౌస్, డి వన్నూర్, హెచ్ శర్మాస్ వలి, ఎం మల్లికార్జున, బి నారాయణస్వామి, వి అంజనమ్మ, వెంకటేష్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరంలో పంటలు నష్టపోయిన రైతులకు ఉచిత పంటల బీమా మంజూరులో అన్యాయం చేసిందని ఆరోపి స్తూ రైతులు రోడ్డెక్కి ఆందోళన నిర్వహించారు. ఉరవకొండ మండలం చిన్న ముష్టురు గ్రామ సమీపంలో అనంతపురం- బళ్లారి హైవే రహదారిని రైతు లు దిగ్బంధించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో తెలుగుదేశంసపీఖ అనుబంధ రైతు సంఘం నాయకులు కూడా పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు గోపాల్,మనోహర్ మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులందరికీ కూడా బీమా వర్తింప చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాట మార్చి రైతులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. 2022 ఖరీఫ్ సీజన్లో అత్యధిక శాతం రైతులు కంది,పప్పు సెనగ, వేరుశనగ పంటలను సాగు చేశారని అయితే ప్రభుత్వం నామమాత్రంగా రైతులు సాగు చేసిన చీని,పత్తి పంటలకు బీమా మంజూరు చేసి అత్యధిక శాతం రైతులు సాగుచేసిన పంటలకు బీమా మంజూరు చేయ కుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించి 90శాతం సాగు చేసిన కందిపప్పు, పప్పు శనగ, వేరుశనగ రైతులకు బీమాను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఆందోళన చేస్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు కొంతసేపు పోలీసులకు రైతులకు తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో చిన్న ముష్టురు, పెద్ద ముష్టురు, ఇంద్రావతి గ్రామాల రైతులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలువ ఏర్పాటు సాధనకు కలసిరండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : వర్షాలతో ప్రతి ఏటా తుంగభద్ర జలాశయం పూర్తి స్థాయిలో నిండిన అనంతరం వందల టిఎమ్సీల వరద నీటిని మళ్లించు కోడానికి సమాంతర కాలువ అవసరమని సీపీఐ అనుబంధం ఎపి రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ సంయుక్తంగా పేర్కొన్నారు. ఈ విషయం పై రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్జీఓ హెూమ్ లో ఈనెల 5 న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. వర్షపు నీరు అధికమై వరద నీరంతా తుంగభద్ర జలాశయంకు చేరుతోందన్నారు.అనంతరం డ్యామ్ నిండిపోయి వందల టిఎమ్సి ల వరదనీరు వృధాగా సముద్రంలోకి మళ్లిస్తున్నారన్నారు.ఆనీటిని మళ్ళించుకోడానికి సమంతర కాలువ అవసరమని దీంతో బళ్ళారి , అనంతపురం, కర్నూలు కడప జిల్లాలు సస్యశ్యామల మౌతాయన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్జీఓ హెూమ్ లో ఉదయం 11 గం లకు ప్రారంభమయ్యే ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, ప్రజలు, రైతులు , వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలి రావాలని సీపీఐ, రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయండి

విశాలాంధ్ర-రాప్తాడు : నిరుద్యోగులకు మాట ఇచ్చి జగన్ మోసం చేశారని.. తక్షణమే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని ఏఐవైఫ్ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి ధనంజయ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని రేపు అనంతపురం కలెక్టరేట్ వద్ద ధర్నా కు నిరుద్యోగులంతా కదలిరావలవాలని పిలుపునిస్తూ వాల్ పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. ధనుంజయ మాట్లాడుతూ ప్రాథమిక పరీక్షల్లో ఆర్హత సాధించిన కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. పశు సంవర్ధక శాఖలోని అనిమల్ హస్బండరి అసిస్టెంట్స్, ఏపీపీఎస్సీ గ్రూప్ 1, 2, 4 తోపాటు వివిధ శాఖల లోని ఖాళీలను భర్తీ చేయాలన్నారు. వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేసి ఖాళీగా ఉన్న 55 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు కూడా భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా గ్రామ, వార్డు సచివాలయాలలో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలు, కళాశాలలు, విశ్వవిద్యాలయ అధ్యాపక పోస్టులు కూడా భర్తీ చేయాలన్నారు. ప్రాథమిక (ప్రిలిమ్స్) ప్రధాన (మెయిన్స్) పరీక్ష విధానం రద్దుచేసి ఒకే పరీక్ష నిర్వహించాలన్నారు. నెగిటివ్ మార్కులు విధానాన్ని తీసివేయాలన్నారు. ఏపీపీఎస్సీ, ఇతర ఉద్యోగ నియామక పరీక్షల ప్రశ్న పత్రాలు తెలుగును ప్రామాణికం చేసుకొని తయారు చేయాల న్నారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వ శిక్షణా ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యోగార్థుల కోసం వయోపరిమితి 45 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఏఐవైఫ్ జిల్లా మాజీ నాయకులు దుర్గాప్రసాద్, కృష్ణ, సాయి, బాషా, మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై అన్ని పార్టీలు మాట తప్పాయి

విశాలాంధ్ర-రాప్తాడు : ఎస్సీ వర్గీకరణపై అన్ని పార్టీలు మాట తప్పాయని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు ఆవేదన వ్యక్తంచేశారు. రాప్తాడు ఆర్డీటీ పాఠశాలలో మంగళవారం ఎమ్మార్పీఎస్ చలో హైదరాబాద్ సమావేశాన్ని నిర్వహించారు. ఏపీలో 8 శాతం పైగా ఉన్న మాదిగలను అన్ని రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నాయన్నారు. వర్గీకరణకు సహకరించని పార్టీల జెండాలు మాదిగలు మోయవద్దని వచ్చే 2024 ఎన్నికల్లో ఆయా పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. వర్గీకరణపై సీఎం జగన్ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనకు ఈనెల మూడో వారంలో 20 లక్షల మంది ప్రజలతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త సామ్రాట్ కే.బీ. మధు మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ హరిగోపాల్, కో కన్వీనర్ కదిరప్ప, యువసేన జిల్లా నాయకులు శీను, ఎంఎస్పీ నాయకులు కూడేరు రాజు, నియోజకవర్గ ఇంచార్జి లు నరేశ్, నాగభూషణ, రాప్తాడు నియజకవర్గ వీహెచ్పీఎస్ నాయకులు జానకీరామయ్య, జయమ్మ, ఉసేనమ్మ, మరుగుజ్జుల సంఘం మద్దిలేటి, బీకేఎస్ శ్రీరాములు, నియోజక వర్గ సలహాదారు డీలర్ లక్ష్మన్న పాల్గొన్నారు.

సర్పంచ్ నిధులను దారి మళ్లించిన రాష్ట్ర ప్రభుత్వం

విశాలాంధ్ర-శింగనమల : వైసీపీ ప్రభుత్వం మరో మారు సర్పంచులకు నోట్లో దుమ్ము కొట్టారని కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు విడుదల చేసిన 8660 కోట్లు నిధులను మరోమారు వైసీపీ ప్రభుత్వం దారి మళ్ళించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాటల్లో జూలై ఒకటో తేదీన ఏపీ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ 2022-23 సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు 2010 కోట్ల రూపాయలకు గాను988 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని, వాటిని త్వరలో సర్పంచుల పిఎఫ్ ఎంఎస్ ఖాతాలో జమ చేస్తామని, రెండవ విడత నిధులకు ప్రతిపాదనలు పంపుతామని కమిషనర్ లిఖితపూర్వక సమాధానం విడుదల చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. 2022-23వ ఆర్థిక సంవత్సరం పూర్తయి కూడా నాలుగు నెలయ్యిం దని రెండు సంవత్సరాల క్రితం పంపాల్సిన ప్రతిపాదనలు ఇప్పుడు పంపడం అంటే రాష్ట్ర అభివృద్ధి,గ్రామాల ప్రజల పట్ల సర్పంచుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అభిప్రాయం ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ హెూదాలో ఉండి లిఖితపూర్వక ప్రకటన విడుదల చేసే ముందు గతంలో 14 ,15 ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు విడుదల చేసినటువంటి 8660 కోట్ల రూపాయలు సర్పంచుల సంతకం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం దొంగలించి దారి మళ్లించిన విషయాన్ని కూడా లిఖితపూర్వక సమాధానం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 2010 కోట్లు వెంటనే సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాలో జమ చేయాలని, సర్పంచులకు ఇప్పటివరకు హక్కుగా రావలసిన12690 కోట్ల రూపాయలు సర్పంచుల ఖాతాలో జమ చేసేంతవరకు రాజీలేని పోరాటాలు చేస్తామని భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలకు కార్యచరణ త్వరలో ప్రకటిస్తామని హెచ్చరించారు.

జాతీయ రహదారిపై సూచిక బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రసన్నాయపల్లి,రాప్తాడు జాతీయ రహదారిపై ప్రమాదాలు తగ్గించేందుకు అనంతపురం జిల్లా ఎస్పి. శ్రీనివాస రావు ఆర్డీటీ యాజమాన్యంతో స్వయంగా మాట్లాడి రహ దారిపై ప్రమాధాల నివారణకు ఆర్డీటీ సహాయంతో మంగళవారం సూచిక బోర్డులను ఏర్పాటు చేసామని రాప్తాడు ఎస్ఐ ఆంజనే యులు తెలిపారు. వాహనధారులు రహదారి నిబంధనలు పాటించి ప్రమా దాలుతగ్గించడానికితోడ్పాటు అందించాలన్నారు.

పివికెకె కళాశాలను తనిఖీ

విశాలాంధ్ర- జెఎన్టియుఏ : పివికెకె ఇంజివరింగ్ కళాశాలను మంగళవారం ఎన్ బి ఎ అక్రిడేషన్ బృందం కళాశాలలోని మౌళిక వసతులను, భవనాలను, వివిధ విభాగాల చెందిన ల్యాబోరేటును, సెమినార్ను, వివిధ విభాగాలకు చెందిన విభాగాధిపతులతో పాటు అధ్యాపక బృందంను, నియామకాలు తరగతి గదులను కమిటీ చైర్మన్ ఆచార్య టి. ఎస్. మృత్యుంజయ క్షుణంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు.కళాశాల వ్యవస్థాపకు డు డా. పల్లె రఘునాథ్ రెడ్డి, చైర్మన్ పల్లె కిశోర్, కళాశాల ప్రిన్సి పాల్ డా బండి రమేష్ బాబు, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత రెడ్డి, ప్రతికాధికారి ఆచార్య శ్రీనివాసులరెడ్డి, డైరెక్టర్ సింధూర్ రెడ్డి, ఎంబీఏ ప్రిన్సిపాల్ డా. ఏం. సుబ్బారావు, పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ వైభవ్ పాల్గొన్నారు.

విద్య వ్యతిరేక విధానాలను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : విద్య వ్యతిరేక విధానాలను ఐక్యతగా నిర్మూలిద్దామని జిల్లా అధ్యక్షుడు కుళాయి స్వామి, కార్యదర్శి చిరంజీవిలో పేర్కొన్నారు. మంగళవారం మంత్రాలయంలో ఏఎస్ ఎఫ్ రాయలసీమ జిల్లాల విద్య వైజ్ఞానిక రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులు కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో బోధన సిబ్బంది లేక విద్యార్థులు జీవితాలు అఘాతంలో పడుతూ ఉన్నాయన్నారు. నియామకాలు చేపట్టకుండా కాలయాపన చేస్తూ ప్రొఫెసర్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ఖాళీగా ఉంచుతూ ప్రతిభావంతు లకు అవకాశాల కల్పన లేకుండా నిరుద్యోగులుగా ఉండిపోతు ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యపు విధానాలతో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు పోరాటాలకు సంసిద్ధం కావాలన్నారు. అనంతపురం జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయం నెలకొల్పిన నిధులు విడుదల చేసేంతవరకు ఉద్యమాల కార్యచరణ చేపట్టేలా ప్రణాళికలను రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతు యాదవ్, కార్యవర్గ సభ్యుడు అంజి, ఉమేష్ ,మహేష్, వేణుగోపాల్ చిరంజీవి, నరసింహ యాదవ్, రజిని ఆనంద్, వంశీ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు అఖిల్, వెన్నెల, లిఖిత, సాయి రాజేశ్వర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

బదిలీపై వెలుతున్న ఏపీవోకు వీడ్కోలు

విశాలాంధ్ర-బెలుగుప్ప : ఉపాదిహామీపథకం ఏపీవో క్రిష్ణమూర్తి గుంతకల్లుకు బదిలీ కాగా మంగళవరం ఎంపీడీఓ రామచంద్ర , ఎంపీపీ పెద్దన్న, ఎంఈఓ మల్లారెడ్డి ఘనంగ సన్మనించి వీడ్కోలు పలికారు. మండలంలో ఉపాధి హామీపథకం అమలుకు ఎంతోకృసి చేశారని ఎంపి కొనియాడరు. మండలంలో రెండేళ్లుగా ఏపీవోగా పనిచేసిన కృష్ణమూర్తి పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పరలో చూపించిన ఘనత సాధించారని కొనియాడారు.

సిఐ ఆనందరావు మృతి మిస్టరీని వెలికి తీయాలి

విశాలాంధ్ర-శింగనమల : తాడిపత్రి పట్టణం సీఐ ఆనందరావు మృతి మిస్టరీని వెంటనే వెలికి తీసి ఆ కుటుంబానికి సత్వర పరిష్కారం చేసి న్యాయం చేయాలని దళిత సంఘాల నాయకులువెంకటనారాయణ, ఆదినారాయణ ,ఓబులేసులు డిమాండ్ చేశారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సీఐ మృతికి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తాడిపత్రి సీఐ ఆనందరావు తమ విధులను సక్రమంగా నిర్వర్తించేవాడని ఆయన ఆత్మహత్య చేసుకునే పిరికివాడు కాదని, దీనిలో దాగి ఉన్న మిస్టరీని పోలీసులు ఛేదించి ఆ కుటుంబానికి న్యాయం చేసి అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల జిల్లా రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాలు ఏకమై న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు గొల్లప్ప, వీరనారాయణ, ఆదినారాయణ, కొండప్ప, ఓబులేసు, నాగేంద్ర, పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫీజులు వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర - రాయదుర్గం : పెంచిన పరీక్ష ఫీజులు సెమిస్టర్ ఫీజులను వెంటనే తగ్గించాలంటు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ, ఏఐవైఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి కొత్రిష్ జూనియర్ కళాశాల వద్ద మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఎస్కెయూ యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి డిగ్రీ విద్యార్థిని విద్యార్థులకు ఉన్న ఫిజులను రెండింతలు ఫీజులు పెంచుతూ ఫీజులు పెంచడంతో విద్యార్థిని విద్యార్థులు ఫీజులు కట్టలేక తీవ్ర ఆందోళన చెందుతున్నారు.విద్యార్థిని విద్యార్థులు మాస్ కార్డ్ మైగ్రేషన్ టిసి పేర్లతో డబ్బులు కట్టించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఎగ్జామ్స్ సమయం మించిపోతే ఐదు వేల నుండి పది వేల రూపాయలు చెల్లించి ఫీజు కట్టాలి మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం విద్యార్థు లను నాలుగు వందలు మంది దాకా విద్యార్థులు ఉన్నారు కేటీఎస్ కాలేజ్ 30లక్షల వరకు ఇవాళ ప్రభుత్వా నికి ఎగ్జామ్ ఫీజు ద్వారా డబ్బులు చెల్లించాలి విద్యార్థిని విద్యార్థులకు వసతి దీవెన విద్యా దీవెన ఇస్తూ విద్యార్థులు దగ్గర వసూల్ కార్యక్రమము నిర్వహించారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులు జీవితాలను నాశనం చేసే పద్ధతిలో ఎస్కే యూనివర్సిటీ ముందుకు వెళ్తుంది రాయదుర్గం వెనకబడిన ప్రాంతం ఇక్కడ ఉన్నటు వంటి విద్యార్థులు పేద విద్యార్థులే కరువు స్కాలర్షిప్ లు ఇచ్చి ఆదుకోవాల్సింది సమయాలలో విద్యార్థులతో వసూళ్ల పర్వం నిలిపివేయాలన్నారు. పెంచిన ఎగ్జామ్ ఫీజులను తగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాల నాయకులు శివ, రాజు, వంశీ, హర్ష, భాస్కర్, కిషోర్, కెటిఎస్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ప్రజల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - తాడిపత్రి : మున్సిపాలిటీ నివసిస్తున్న ప్రజా సమస్యలైన అండర్ డ్రైనేజీ, మురుగునీరు, త్రాగు నీటిలో కలుషితం అవడం తదితర సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు మున్సిపల్ కమిషనర్ రవికి వినతి పత్రం అందజేశారు. మొదట గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మునిసిపల్ కమిషనర్ రవికి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణం లోని పలు వీధులలో అండర్ డ్రైనేజీ, కొన్ని కాలనీలలో గుంతలు పడ్డ రోడ్లు, పలు కాలనీలలో వీధిలైట్లు వెలగక పోవడం, డివైడర్ల తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా అండర్ డ్రైనేజ్ లీకై త్రాగునీటి పైపులైన్ల ద్వారా త్రాగునీటి కలుషితం అవు తున్నాయి. దీంతో పట్టణ ప్రజలు అనారోగ్య పాలై పలు వ్యాధులు వ్యాపించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. కావున క్షేత్రస్థాయిలో పరి శీలించి ప్రజా సమస్యలు పరిష్కరిం చాలని కమిషనర్ను డిమాండ్ చేశారు. మందాల శివ, బాల కంబగిరి పాల్గొన్నారు.

సంతాప ర్యాలీలో పాల్గొన్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర-యాడికి : తాడిపత్రి టౌన్ సిఐ ఆనందరావు మృతి పట్ల మున్సిపల్ చైర్మన్ జె. సి. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జేసీ నివాసం నుండి మహాత్మగాంధీ విగ్రహం వరకు తాడిపత్రి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ చేశారు. అనంతరం టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆనందరావు చిత్రపటం వుంచి పూలమాలవేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల టిడిపి కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, నాగముణి రెడ్డి,తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి చరణ్,రవి కుమార్ రెడ్డి,తాంద్ర విక్రమ్ , మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ,కులశేఖర్,రామచంద్రా రెడ్డి, నీలకంఠారెడ్డి, లక్ష్మణ్,పుప్పాల దేవేంద్ర,మెకానిక్ బాబు, రాము నాయక్,జయ నాయక్,హరి, భాస్కర్, గంగరాజు, రాజా, రఘు, బాలు,హరి,తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డోన్ కోర్టు నందు

OS.No 420/2022

సుంకర రాఘవేంద్ర...................................వాది

v/s

బి.వెంకటేష్,
Sicncedied Rep...byLegal heirs ....
D1.B వేణుగోపాల్
మరియు,D2. B.deepika D/o late..వెంకటేష్.....ప్రతివాదులు
చిరునామా, పంకాయల వీధి, ఉటకల్లు రోడ్డు, బేతపల్లి గ్రామం గుత్తి మండలం, అనంతపురం జిల్లా

రెండవ ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబర్ దావాలోని వాది రెండో ప్రతివాదివి అయినా నీవు ఇవ్వవలసిన ప్రాంసరీ బాకీ రాబట్టు నిమిత్తం గానుదావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా వాయిదా 14.07.2023 తేదీన ఉన్నది. దావా నందు రెండవ ప్రతివాది అయిన నీవు పై తేదీన ఉదయం 10.30 గంటలకుమీరు గాని,మీ తరపున వకీలు గారు గాని హాజరై పై కోర్టు నందు ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేయవచ్చును.లేనిచో సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా.....14.07.2023

కానాల మహేష్,
జె.రవిమోహన్,
జి.మద్దులేటి స్వామి
వాది పరం న్యాయవాదులు, డోన్, నంద్యాల జిల్లా
సెల్ : 9441656595, 9440859827

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 05, జూలై 2023

తెలుగుజాతి గర్వించ బిడ్డ, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

విశాలాంధ్ర-ధర్మవరం : మన తెలుగుజాతి గర్వించదగ్గ బిడ్డ, మన్యం వీరుడు, అల్లూరి సీతారామరాజు అడుగు జాడల్లో అందరూ నడవాలని, గ్రంథాలయ అధికారిని అంజ లి సౌభాగ్యవతి తెలిపారు.మంగళవారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల గ్రంథాలయ ప్రధాన శాఖలో అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలను పాఠ కుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. తదుపరి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. తదుపరి అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ తెల్లదొరల కబంధ హస్తాల నుంచి మన దేశానికి స్వాతంత్రం తెప్పించడానికి అల్లూరి ప్రాణమును కూడా పణంగా పెట్టిన మహనీయ వ్యక్తి అని తెలిపారు. ఈరోజు వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని వారు తెలిపారు. తదుపరి అల్లూరి సీతారామరాజు దేశానికి చేసిన సేవలు, ప్రజలకు దేశభక్తిని వివరించిన వైనం వారు పాఠకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సత్యనారాయణ, శివమ్మ, రమణా నాయక్, గంగాధర్, గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేరుశనగ పంటకు బీమా అందజేయాలి

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి : మండలంలోని వేరుశనగ రైతులకు ప్రభుత్వం తక్షణమే బీమా పరిహారం అందజేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ నాయకులు మంగళవారం తాహసిల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోనే పెద్ద మండలంగా పేరుగాంచిన ముదిగుబ్బ మండలంలో 70 శాతం మంది వేరుశనగ పంట జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వేరుశనగ పంటకు ప్రభుత్వం భీమా పరిహారం ఒక్క పైసా కూడా అందజేయకుండా మండలానికి మొత్తం పూర్తిగా విస్మరించి కేవలం కంది , చీని తదితర పంటలకు మాత్రమే పరిహారాన్ని అందించడం జరిగిందన్నారు. ముఖ్యమైన వేరుశనగ పంటను పూర్తిగా పక్కన పెట్టి ఒక్క రూపాయి కూడా వేరుశనగ రైతన్నలకు అందించకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా జగనన్న ప్రభుత్వం మండలంలోని వేరుశనగ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే వేరుశనగ పంటకు కూడా తగినంత రీతిలో పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలోనే సీపీఐనే కాకుండా మిగతా ప్రతిపక్ష పార్టీల నాయకులతో కలిసి పెద్ద ఎత్తున నిరంతర ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా సీపీఐ నాయకులు హెచ్చరించారు.. అనంతరం వారు తమ డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ నాగేంద్రకు అందజ ేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు గుంజేపల్లి కృష్ణయ్య, తిప్పయ్య, రామకృష్ణ, అదెప్ప, వెంకటనారాయణ చాంద్బాషా, లింగప్ప ఈశ్వర్ నాయక్, మార్కండేయులు రాధాకృష్ణ, కుల్లాయప్ప, వెంగమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొనజేటి రోశయ్య జయంతి

విశాలాంధ్ర - హిందూపురం : కాంగ్రెస్ పార్టీ నేత స్వర్గీయ కొనజేటి రోశయ్య జయంతి మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన నేత రోశయ్యని, పిసిసి అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా, ముఖ్య మంత్రిగా, గవర్నర్గా రాష్ట్రానికి అనేక సేవలు అందించారన్నారు. ఆయన సేవలు మరువలేమని, ఆయన ఆశలను ప్రజాసేవ నేటితనం వారు కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాయకులు అమానుల్లా, యూనుస్, జమీల్, అయాజ్, లక్ష్మి రెడ్డి, నరసింహ, సయ్యద్,మొదలగు వారు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లు ప్రజలకు వరం

విశాలాంధ్ర-ధర్మవరం : ఉచిత కంటి ఆపరేషన్లు పేద ప్రజలకు ఒక వరము లాంటిదని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ కార్యదర్శి నాగభూషణ కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో మంగళవారం కంటి ఆపరేషన్ శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కళాజ్యోతి ప్రాంగణంలో ఈ నెల 9వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. శిబిరా దాతలుగా కీర్తిశేషులు ఉబ్బర రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం (ఆర్ ఆర్ గ్రాండ్ బిల్డింగ్స్ యజమాని- అనంతపురం)కుమార్తె లిఖిత అల్లుడు విశ్వ తేజ రెడ్డి లు వ్యవహరించనున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివయ్య, రత్న శేఖర్ రెడ్డి, ప్రసన్న కుమార్, గట్టు హరినాథ్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సీపీఐ అండ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలో మంగళవారం అంబేద్కర్ సర్కిల్‌లో సీపీఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు బాధిత కుటుంబాల వారు కలిసి రాస్తారోకో చేసి నిరసన తెలియ జేశారు. గత 23 రోజుల క్రితం సఫీహా 4 సంవత్స రాలు మిస్సింగ్ అయ్యి ఇంతవరకు ఆచూకీ తెలియడం లేదని దీనిమీద పోలీసులు శ్రద్ధ చూపడంలేదని తల్లిదండ్రులు బంధువులు రోడ్డుపై నిరసన తెలిపారు. మా పాపను వెతికి పెట్టాలని23 రోజుల నుంచి ఎన్నిసార్లు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయే సరికి మా యొక్క బాధను ఈ విధంగా వ్యక్తం చేస్తున్నామని వారు తెలిపారు. ఈ విషయమై కియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటరమణ, పెనుకొండ హెడ్ కానిస్టేబుల్ బాధితులకు నచ్చజెప్పి పాపను వెతికి తీసుకురావడానికి మా విశ్వ ప్రయత్నం చేస్తామని,సిఐతో డి.ఎస్.పి తో చర్చించిన అనంతరం ఒక నిర్ణయం తీసుకుంటామని వారు తెలిపారు.

దుర్గమ్మ అమ్మవారి బోనాలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణములోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి ఆలయం తరపున గ్రామ దేవత అయిన దుర్గ మ్మ అమ్మవారికి బోనాలను మంగళవారం వైభవంగా నిర్వహిం చారు.తోగట వీధి మహిళలచే బోనాలతో దుర్గమ్మ అమ్మవారిని వైభవంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆషాడ మాస మందు అమ్మవారికి ప్రీతికరమైన బోనాలు కార్యక్రమం నిర్వహించుట మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమణ, కార్యదర్శి రాధాకృష్ణ, కోశాధికారి దాసరి వెంకటేశులు(చిట్టి), రాధాకృష్ణ, దాసరి మంజునాథ్, వేల్పుల వెంకటేశు, బండి నాగరాజు, భాస్కర, చింతా చౌడయ్య, దేవాలయ ఆనంద ఆటగాళ్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు : డెంగ్యూ వ్యాధి వ్యాపించకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్, ఏఎంట లక్ష్మీ నాయక్ తెలిపారు. డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల వలన ఈ వ్యాధి వ్యాపిస్తుందని, గ్రామాల్లో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పర్యటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ వ్యాధి గురించి ప్రజలకు తెలియజెప్పాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా గాని మురికినీరు నిలువ ఉన్న, చెత్త చెదారం ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగు చల్లించి పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు తెలిపారు. సబ్ యూనిట్ ఆఫీసర్ రమణయ్య, ఎం పి హెచ్ ఓ కంబగిరి స్వామి, సిహెచ్ఓ గౌరీదేవి, సూపర్వైజర్ నరసింహులు, లాలానాయక్, రామలక్ష్మి మరియు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సురక్ష కార్యక్రమం అర్హులకు వరాలు

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదల పాలిట వరంగా మారిందని, 11 రకాల సర్టిఫికెట్లను అతి కొద్ది రోజుల్లోనే ఇవ్వడం అనేది ప్రగతికి నిదర్శనమని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తొలిసారిగా ఆరవ, ఏడవ, ఎనిమిదవ వార్డులలో గల శివానగర్, తిక్క స్వామి నగర్, కేశవ నగర్ లలోని ప్రజల నిమిత్తం మంగళవారం శివానగర్లోని పార్కు నందు ఏర్పాటు చేశారు. అనంతరం ఆ వార్డు ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమ యొక్క వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఘనంగా విజయవంతం కావడం జరిగింది. సచివాలయాల్లో ఇదివరకే 11 రకాల సర్టిఫికెట్లకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరికీ కూడా సర్టిఫికెట్లను చైర్మన్, కమిషనర్, ఆ వార్డు కౌన్సిలర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి లు మాట్లాడుతూ 11 రకాల సర్టిఫికెట్లకు సర్వీస్ ఫీజు లేకుండా పూర్తిగా ఉచితంగా సేవలను అందిం చడం జరుగుతుందని తెలిపారు. జూన్ 24వ తేదీ నుంచి సచివాలయ ఉద్యో గులు, ప్రజాప్రతినిధులు, ఇంటింటా తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసు కుని పరిష్కార దిశలో కృషి చేస్తున్నారని తెలిపారు.పట్టణంలోని ప్రజలం దరికీ 11 రకాల సర్టిఫికెట్లను అందజేసేందుకు ఈనెల 4 తేదీ నుండి 24వ తేదీ వరకు నిరంతరంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమం కు టీం లీడర్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ వ్యక్తి నుంచి కూడా ఫిర్యాదు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వార్డ్ ప్రజల నుంచి కూడా ఎంతో స్పందన వస్తోందని, గతంలో రోజుల తరబడి ఈ సర్టిఫికెట్లకు తాము కాళ్లు అరిగేలా తిరిగేవాళ్ళమని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, కావలసిన సర్టిఫికెట్లు ఇంత తొందరగా ఇవ్వడం మాకెంతో సంతోషాన్ని, తృప్తిని ఇస్తోందని ప్రజలు తెలపడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. కులం, మతం, ప్రాంతం పార్టీలు చూడకుండా, లంచాలు, వివక్షత లేకుండా అర్హత ఒకటే ప్రామానికంగా తీసుకొని, నిర్వహిస్తున్నామని తెలిపారు.అర్హులైన వారందరికీ కూడా 11 రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. తదుపరి శివానగర్, తిక్క స్వామి నగర్, కేశవ నగర్ నుంచి 2,270 దరఖాస్తులు వచ్చాయని వాటిని కూడా పర్యవేక్షణ జరిపి, త్వరలోనే సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.కౌన్సిలర్లు గద్దం వరలక్ష్మి బ్రహ్మయ్య ఆచారి, మాసపల్లిసాయికుమార్, టిపిఓ సుబ్బరాయుడు, ఎన్నికల తహసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఆనంద్, డి ఈ వన్నూరు స్వామి, సచివాలయ అడ్మిన్లు శంకర్ రెడ్డి, వెంకటేశులు, కరీమున్, సచివాలయ ఉద్యోగులు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన రజోత్సవ గురుపూర్ణిమ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని సాయి నగర్ పుట్టపర్తి

రోడ్డులో గల శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో ఈనెల మూడవ నాలుగవ తేదీలలో రెండు రోజుల పాటు రజతోత్సవ గురుపూర్ణిమ వేడుకలను శిరిడి సాయిబాబా సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మొదటి రోజు వేలాదిమందికి బాబా పాద దర్శనం భక్తుల కొరకు గావించారు. దాదాపు 20వేల మందికి పైగా అన్నదానం కూడా పంపిణీ చేశారు. తదుపరి చివరి రోజు మంగళవారం ఉదయం బాబాకు ప్రత్యేక పూజలతో పాటు కాగడ హారతి, అభిషేకములు అర్చకుల ద్వారా నిర్వహించారు. తదుపరి లక్ష కుసుమార్చనా కార్యక్రమాన్ని వేద పండితుల ద్వారా నిర్వహించారు. తదుపరి సాయంత్రం బ్రహ్మోత్సవా కార్యక్రమాల్లో భాగంగా బాబా వారి ఉత్సవ విగ్రహాన్ని పూలరతము పై ఆశీనులు చేసి, పట్టణ పుర వీధుల గుండా ఊరేగించారు. గ్రామోత్సవంలో సెమినారాయణి స్వామి కోలాటం మహిళా బృందము, కర్ణాటక, కేరళ కళాకారులు, పృదిండి నరసింహులు చెక్కభజన బృందం, రామలక్ష్మణులు, గ్రామో త్సవములో ఆకర్షణగా నిలిచారు. గురు పూర్ణిమ వేడుకలు సాయి నగర్‌లో గల షిరిడి సాయిబాబా సేవా సమితి వారు ప్రతి సంవత్స రం ఈ కార్యక్రమాన్ని కన్నుల పండుగ చేస్తున్నారు, ఇటువంటి కార్యక్రమాల పైన పట్టణ భక్తాదులు, ప్రజలు, వేలాదిమంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.అధ్యక్షులు సూర్యప్రకాష్, కార్యదర్శి రాంప్రసాద్, కోశాధికారి హేమంత్ కుమార్, సభ్యులు టిసి. నారాయణరెడ్డి, సూర్యనారాయణ, రామలింగయ్య,జెసి.నాయుడు, కె.వీరనారాయణ, మంజు, లీల, శోభ, వేలాదిమంది భక్తాధులు పాల్గొన్నారు.

గవర్నర్ ని కలిసిన మాజీ మంత్రి పల్లె

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టిడిపి నాయకులు కలిశారు. మంగళవారం శాంతిభవన్లో గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలి శారు.భగవాన్ సత్యసాయి బాబావారి మహసమధిని దర్శించుకోవడంతో పాటుగా వీరి సమక్షంలో గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతులు మీదుగా సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రెండు రోజులు పర్యటన నిమిత్తం పుట్టపర్తి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారితో మంగళవారం నాడు ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి వర్యులు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ,తెలుగుదేశం పార్టీ నాయకులు ఊరు వాకిలి సురేష్‌నాయుడు, కొత్తచెరువు కన్వీనర్ శ్రీనివాసులు, గంగాధర్ నాయుడు, బేకరీ నాయుడు,వెంకట్రాముడు తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాతావరణ బీమా వర్తింప చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్య సాయి : ఏపీ రైతు సంఘం కనగాని పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏ.వో ఆఫీస్ బందు చేసి నిరసన తెలపడం జరిగినది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ ,గౌరవా ధ్యక్షులు బెల్లం.మహదేవ్, మాట్లాడుతూ కను గానిపల్లి మండలంలో వేరుశనగ,మిరప, టమోటా ,అరటి ,మొక్కజొన్న, మామిడి ,తదితర

పంటలు అకాల వర్షాలు వలన వీధుర గాలుల వలన వాతావరణం అనుకూలించక అనేక మంది రైతులు పంటలను నష్టపోవడం జరిగినది .ప్రభుత్వ అధికారులు వాతావరణ బీమా నష్టపోయిన పంటలకు వచ్చేటట్లు చర్యలు చేపట్టనందున మండలంలోని రైతులు లక్ష లు రూపాయలు నష్టపోయారని అధికారుల నిర్లక్ష్యం వలన నష్టపోయిన రైతులకు రెండో విడతలో న్యాయం జరిగేటట్లు వాతావరణ బీమా వచ్చేటట్లు ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని, అదే విధంగా తెలంగాణ ప్రభుత్వ తరహాలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి రైతుకు ,ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు సాగు సాయం చేసి రైతులను ఆదుకోవాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, రుణమాఫీ చట్టాన్ని తీసుకొని రావాలని ,ఇప్పటి వరకు ఉన్న రుణాన్ని రెండు లక్షల వరకు మాఫీ చేయాలని ,రైతులను ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది. ముఖ్యంగా స్వర్గీయ శ్రీ రాజశేఖర్ రెడ్డి గారు అధికారం లోకి రాగానే ఉచిత విద్యుత్తు పైన సంతకం పెట్టిన ఘనత ఆయనకే దక్కిందని, అయితే ఆయన వారసుడు అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి ఉచిత విద్యుత్కు మంగళం పాడే విధంగా రైతుల మోటార్లకు మీటర్లు బిగించాలని అధికారుల పట్ల ఒత్తిడి తీసుకొని రావడం జరుగుతున్నదని ,రైతుల మోటార్లకు మీటర్లు బిగించడం జరిగితే రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉన్నదని, మోటార్లకు స్మార్ట్ మీటర్ బిగించాలని ఆలోచన ప్రభుత్వం పూర్తిగా విరమించుకో వాలని, రైతు ప్రభుత్వం అని ఉత్త మాటలు చెప్పకుండా రైతుల కోసం చెప్పిన హామీలను నిలబెట్టుకోవాలని, వారు ఉన్న హితవు పలికారు. కేంద్ర ప్రభు త్వం 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన ప్రధాని మోడీ గారు , రెట్టింపు కాదు కదా ఉన్న ఆదాయాన్ని ఊడగొట్టే విధంగా,రైతుల నడ్డి విరిచే విధంగా మూడు నల్ల చట్టాలను తీసుకుని వచ్చి ,వాటిలో భాగంగానే రైతులకు ఉచిత విద్యుత్ తీసివేసి మోటార్లకు స్మార్ట్ మీటర్ బిగించాలని విధానాలను తీసుకుని రావడం జరిగినది. ప్రభుత్వ విధానాల వలన రైతుల అనేక రకాల అప్పుల పాలవుతూ ,ఆత్మహత్యల పరంపర ఇప్పటికి మన రాష్ట్రంలో కొనసాగుతున్న దని, వలసలు కొనసాగుతున్నాయని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానా లను రైతులకు అనుకూలంగా ఉండేటట్లు చూడాలని రాబోయే ఎన్నికలలో , రైతుల ఆదాయం రెట్టింపు చేసే విధంగా ,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ,ప్రతి రాజకీయ పార్టీ మేనిఫెస్టో చేర్చాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగినది. అలా కాని పక్షంలో రైతులను సమీకరించుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. బాలరాజు సిపిఐ మండల కార్యదర్శి , రామగిరి మండ ల ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప,,వడ్ల గోవిందు రైతు సంఘంగౌరవ అధ్యక్షులు, అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిఈశ్వరయ్య,ఎం వెంకట లక్ష్మి, ముత్యాలు, రాము, ప్రసాద్ ,బి. నాగార్జున, మహానంద, జి రామ మోహన్ పాల్గొన్నారు.

జగన్ అసమర్థత పాలనకు విసిగిన ప్రజలు

విశాలాంధ్ర - గుంతకల్లు : జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర పరిపాలన అసమర్థత పరిపాలనగా మార్చినందుకు పూర్తి స్థాయిలో ప్రజా వ్యతిరేకత ఏర్పడిందని ప్రస్తుతం చంద్రబాబు పాలన చాలా అవసరమని టీడీపీ వామపక్షాల కూటమితో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని టిడిపి మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఎండ కట్టేందుకు టిడిపి చేపట్టిన

బస్సు యాత్రలో భాగంగా మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విచ్చేసిన టిడిపి నాయకులు మాజీ మంత్రి కాలు శ్రీనివాసులు,టిడిపి మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, సింగనమల ద్విసార ఆలం నరస నాయుడు, ముండిమడు కేశవరెడ్డిలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, సీపీఐ ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు శాలువా పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో కాలువ శ్రీనివాసులు,డి.జగదీష్ మాట్లాడుతూ... తీవ్రమైన ప్రజా వ్యతిరేకత మూట కట్టుకున్న జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రజల్లో ఎప్పుడెప్పుడు దించేయాలి అని పట్టుదల కసి కనపడుతుందని అన్నారు. అర్జెంటుగా ముఖ్యమంత్రి స్థానం నుండి దించితే తప్ప ఈ రాష్ట్రానికి భవిష్యత్తు లేదనే దృఢమైన స్థిరమైన అభిప్రాయానికి ప్రజలు వచ్చారని అన్నారు. పాదయాత్రలో అడుగడుగునా నీరాజనం పలికారని ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పూర్తిస్థాయిలో కనపడుతుందని చంద్రబాబు పరిపాలన ఇప్పుడు చాలా అవసరమని ప్రజలు ముక్తకంఠంతో నిలదీస్తున్నారని అన్నారు. నవరత్నాల పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో 30లక్షల ఇండ్లు కట్టిస్తానని చెప్పాడు అయితే 3లక్షలైన ఇల్లులు కట్టారా అంటే అదికూడా లేదు ప్రస్తుతం రాష్ట్రంలో 65వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్లు పెంచుతానని జగన్ చెప్పుకొచాడని అయితే 30 లక్షల మంది ఉన్న వృద్ధులకు పింఛన్లు పెంచకుండా ఏడున్నర లక్షల మందికే పింఛన్లు పంచుతున్నారని మండి పడ్డారు. 60లక్షల మంది రైతులకు రైతు భరోసా కల్పిస్తానని హామీలు ఇచ్చారు ప్రస్తుతం ఎంతమందికి ఇస్తున్నా వని గ్రహిం చాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాజేస్తున్నారని విమర్శించారు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకత పూర్తిగా ఉందని 1994లో వచ్చిన ఎన్నిక ఫలితాలు మళ్లీ రాష్ట్రంలో వస్తాయని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలపై టిడిపి వామ పక్షాల ప్రజా సంఘాలను కలుపుకొని ప్రభుత్వ నిరంకుశ వైఖరి పై దశల వారీగా ఉద్యమాలతో ప్రభుత్వాన్ని మెడలు వంచుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సీపీఐ నియోజకవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్ ,సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్,సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండిగౌస్,సీపీఐ మండల సహాయ కార్యదర్శి రామంజినేయులు, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర,సీపీఐ నాయకులు మురళికృష్ణ, మల్లయ్య,ఉమ్మర్ బాషా,వెంకట్ నాయక్,గురుస్వామి,లింగన్న, చిదాంబ రం,టీడీపీ నాయకులు పవన్ కుమార్ గౌడ్,న్యాయవాది కృష్ణరెడ్డి, న్యాయవాది ప్రతాప్ నాయుడు,కేసి హరి ,వెంకట శివుడు,తలారి మస్తానప్ప, వాల్మీకి రాము,నందీశ్వర్,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర - హిందూపురం : చౌలూరు పిహెచ్సి నందు జయమ్మ అధ్యక్షతన మంగళవారం ఆశ వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని , తెలంగాణ తరహా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు రూపాయలు తక్షణం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పని ఒత్తిడి తగ్గించాలని, ఆశ వర్కర్లు టీబీ బకాయిలను మరియు లెప్రసీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసిలో చేరిన ఆశ వర్కర్లకు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి కండవాలు వేసి సాధారంగా ఆహ్వానించి ఏఐటీయూసీ సభ్యత్వాన్ని ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు జెబిఉల్లా, పట్టణ కార్యదర్శి మారుతీ రెడ్డి, ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు జయమ్మ, పద్మావతి, నిర్మల, గంగరత్న, రాధా, సరస్వతి, భాగ్యమ్మ, అలివేలమ్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్షికోత్సవ శుభాకాంక్షలు

నైతిక విలువలే ప్రాతిపదికగా ప్రభుత్వానికి,
ప్రజలకు వారధిగా వాస్తవికతకు అద్దం పట్టే విధంగా
వార్తలను ప్రచురిస్తూ మెరుగైన సమాజం కోసం
7దశాబ్దాలుగా కృషి చేస్తున్న విశాలాంధ్ర
దినపత్రిక 71 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డాక్టర్.ప్రవీణ్ కుమార్
పశువైద్యశాల
ఓబులదేవరచెరువు మండలం
శ్రీసత్యసాయి జిల్లా

శాకాంబరి అలంకరణలో వాసవి మాత దర్శనం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాల యంలో మంగళవారం ఉదయం ఆషాడ మాసం మంగళవారం వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవి మాతను శాకాంబరి అలంకరణలో భక్తాదులకు దర్శనమిచ్చా రు. అర్చకులు చంద్రశేఖర్ శర్మ, నారాయణ శర్మలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి, భక్తాదులకు తీర్థ ప్రసాదాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాసవి మాత యొక్క జీవిత చరిత్రను కూడా భక్తులకు తెలియజేశారు. ఈ శాఖంబరి అలంకరణ కార్యక్రమం వాసవి మహిళా మండలి అధ్యక్షులు పోల మడ రూప రాగిని, కార్యదర్శి కాకుమాని కళ్యాణి, ఉపాధ్యక్షులు వాణి, శోభా దేవి, మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించుకున్నారు. తొమ్మిది రకాల పండ్లు, 16 రకాల కూరగా యలు, ఆకుకూరలతో కలిసి మొత్తం 350 కేజీలతో ఈ శాఖంబరి అలంకరణను చేయడం మాకు ఎంతో సంతోషాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదుపరి ఆర్యవైశ్య మహిళలు వాసవి పారాయణం, సంకీర్తనలు నిర్వహించారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.సభ్యులు ప్రశాంతి వీణ విజయతో పాటు అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వంక పురంబోకు ఆక్రమణ పై చర్యలేవి..?

విశాలాంధ్ర-లేపాక్షి : ఎలాంటి అనుమతులు లేకుండా పట్టపగలే వంక పోరంబోకు స్థలాలలో ఇష్టారాజ్యంగా ప్రైవేటు వ్యక్తులు రోడ్డు వేసుకుంటు ంటే అక్రమాలను అడ్డుకోవలసిన తహసిల్దార్ నిర్లక్ష్యపు నిద్రలో ఉండడం మంచిది కాదని రైతన్నలు బహిర ంగంగా చర్చించు కుంటున్నారు. చోళ సముద్రం రెవిన్యూ



పొలంలో టోల్గేట్ సమీపంలో ఉన్న వంక లోనే ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దర్జాగా రోడ్డు నిర్మించుకుంటున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇప్పటికే వంకలు అక్రమాలకు గురై వర్షా బావ పరిస్థితుల్లో వరద నీరు గ్రామాల మీదపడి అటు వంట పొలాల పై వరద నీరు వెళ్లడంతో పంటలు కూడా తీవ్రంగా నష్టపోయిన సంఘ టనలు ఎన్నో ఉన్నాయి. అంతేకాకుండా వంక పోరంబోకు లో వేస్తున్న ఈ దారి వంతెన కడితే పక్కనే ఉన్న జాతీయ రహదారి బ్రిడ్జి కిందకి వరద నీరు పోయి రోడ్డు కొట్టుకుపోయిన ఆశ్చర్యం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. పై స్థాయి అధికారులు వంక పురంబోకు రోడ్డు ను తొలగించి వంకను కాపాడితే మంచిదే ఇలాంటి అక్రమాలపై పక్కనున్న రైతులు కూడా స్పందించాలి లేదంటే రేపటి రోజు మీ వంట పొలాలను వరద నాశనం చేసినప్పుడు ఆవేదనే మిగులుతుంది. అధికారుల తీరుపై ప్రజలు తిరగబడతారో లేక మాకెందుకులే అని నిద్రపోతారు వేచి చూడాల్సిందే..

తీర్థయాత్రలు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదం
ఒకరు మృతి.... ఏడుగురికి గాయాలు

విశాలాంధ్ర-గోరంట్ల : తీర్థయాత్రలు వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తున్న సందర్భంలో మండల పరిధిలో బెంగళూరు -హైదరాబాద్ జాతీయ రహదారిలో డ్రైవర్ నిద్ర మత్తులో ఉండి డివైడర్ను ఢీకొన డంతో ప్రమాదం జరిగి ఒకరు మృతి చెంది ఏడుగురుకు గాయాలైనట్లు స్థానిక సీఐ తెలిపారు.సి ఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు...సోమందేపల్లి మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన ఒకటే కుటుంబ సభ్యులందరూ కలసి అరుణా చలం కు తీర్థయాత్రలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా జాతీయ రహదారిలో పాలసముద్రం క్రాస్ సమీపం వద్దకు రాగానే సోమందేపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ అశోక్ డివైడర్ కు ఢీకొనడం వల ఈ ప్రమాదం జరిగిందని, వాహనంలో పదిమంది వస్తుండగా ఒకరు మృతి చెంధారని,ఏడు మందికి తీవ్ర గాయా లయ్యాయని, గాయపడిన వారిని అంబులెన్స్లో పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు.